పత్రికాప్రకటన                                                                                                          కాకినాడ డిసెంబరు 16, 2019.

స్పందనలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారం కలక్టర్ కార్యాలయంలో డివిజన్, మండల స్థాయి అధికారులతో కలక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం స్పందనకు ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీని త్వరిత గతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందన లో రాజమహేంద్రవరానికి సంబంధించి ఎక్కువ అర్జీలు పెండింగ్‌లో వున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వైఎస్ ఆర్ నవశకానికి సంబంధించి 20వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఈ రోజు నుండి పూర్తి చేసిన డేటాను ప్రింట్ తీసి జాబితాను ప్రదర్శించి, సోషల్ ఆడిట్ చేయ్యాలని అధికారులకు కలక్టర్ సూచించారు. సోషల్ ఆడిట్ లోని అంశాలను మీడియా ద్వారా ఎక్కువ పబ్లిసిటీ అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రిపాపులేట్ డేటాను వెంటనే పూర్తి చేయ్యాలన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల అర్హులైన లబ్ధిదారుల జాబితతో పాటు ఎందువల్ల రిజక్ట్ అయిందో తెలుపుతూ జాబితాను ప్రదర్శించాలని సూచించారు. నవశకం సర్వేలో డేటాలో డబల్ ఎంట్రిలు తొలగించాలని సూచించారు. ప్రతి మండల, మున్సిపాల్ వార్డు స్పెషల్ ఆఫీసర్స్ తప్పని సరిగా సర్వే ఎక్కడైతే తక్కువగా వుందో అక్కడ స్వయంగా వెళ్లి తప్పనిసరింగా పర్యవేక్షించాలన్నారు. పేదలందరి ఇళ్ల పంపిణీలో భాగంగా లేఅవుట్ లకు సంబంధించిన వివరాలపై ఈ నెల 18వ తేదీన ఎమ్.పి.డి.ఓలతో ను మరియు ఈ నెల 19వ తేదీన అన్ని మండల తాహసిల్థార్లు, సర్వేయర్స్ తో అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు కలక్టర్ తెలిపారు. పిషరీష్ సంబంధించి అనధికార ఆక్వాచెరువు వెంటనే తొలగించాలని పెండింగ్ లో వున్న 4,644 ఆఫిలికేషన్లు త్వరితగతిన పూర్తి చేయ్యాలన్నారు. ఆక్వా చెరువుల అనుమతి కి జనవరి 4 తో ధరఖాస్తుకు గడువు ముగియనున్నదని తెలిపారు. జనవాసులకు, పాఠశాలలకు, అంగన్ వాడీ సెంటర్లకు దగ్గరలో వున్న ఆక్వా చెరువులను వెంటనే తొలగించాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా వున్న ఆక్వా చెరువులను క్రమబధికారంచాలని సూచించారు. మీ సేవలో వున్న 17,352 పెండింగులను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామ వాలంటీరులతో అధికారులు సమన్వయంతో సక్రమంగా వారితో పని చేయించుకోవాలన్నారు. నూతన సచివాలయ ఉద్యోగుల వివరాలు పంచాయితీ సెక్రటరిలు సియం ఎఫ్ఎస్ లో ఎంటర్ చేయ్యాలని జిల్లాలో ఇప్పటి వరకు 1072 సచివాలయాలకు గాను 638 సచివాలయాల ఎంట్రీల పూర్తి చేసారన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, జెసి-2 జి.రాజకుమారి, జెడ్.పి సిఇఓ ఎమ్.జ్యోతి గుడా వైస్.ఛైర్మన్ అమరేంద్రనాథ్, కాకినాడ నగర మేయర్ కె.రమేష్ కుమార్, ఇతర జిల్లా ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)